# తిక్కన జయంతి

## తిక్కన సోమయాజి

—రాయప్రోలు సుబ్బారావు.

వాగర్థంబుల బాంధవంబు రమణీయప్ప ప్రేమ నిర్మగ్న చే
తో గోపాయిత రక్తి భావముల రీతుల్ ప్రీతి గుర్తించి, త
ద్యోగానంద ఫలాతిరేక రసమాధుర్యం బుపాసించిరే
ప్రాగథ్వర్యులు వారికెత్తెద నమోవాక ప్రసూనాంజలుల్.

ఓ నెల్లూరిపురీమతల్లి భవదీయోపాంత కేదార సం
తానోద్యానములెల్ల శుక్ల సికతాతల్పాభిరామ ప్రవం
తీ నిర్లిప్త పయస్సులాని పలువన్నెల్ శేలు, సౌందర్య
శ్రీ నిక్షేపములై మహాంధ్రకవితా క్రీడాకలాపంబులై.

పునుగుం గస్తురి మొల్లమల్లియల తావుల్ చిమ్మ మా తెన్గు మా
టను శృంగారకవాటమై, రుచికిరీటంబై, కళావాటమై
ధ్వనికూటంబయి, వ్యాసభారతపయోదప్రౌఢ ధారాటమై
తనియన్ బెంచిన తిక్కనార్యుని మహాధ్వర్యంబు కీర్తించెదన్.

తను సృష్టించిన కావ్యచిత్ర మొలుచేతన్ కాకపోన్ తాను ప
ల్కిన పల్కుల్లను వేదవాక్కయి తగంగింపన్ త్రయస్కోటి కం
ఠ నిమజ్జన్మధుధారలన్ తడిచి చేతల్ పేర్చి తీర్చితే
మనమా నోములపంట; తిక్కనమఖి! ఆనందవేలాసుఖీ!

❊

## తిక్కవరపు రామిరెడ్డిగారు

—రాయప్రోలు.

వివిధకళా దళలలితము,
సరసమయము, సుభగతరుణపికస్వర గా
రవమగు వాఙ్మయపద్మము
చవిదేల్చుత రామిరెడ్డి సహృదయచంద్రున్.

ప్రియవృత్తము, సుకుమార వి
నయచిత్తము, కోమల కరుణామసృణ సదా
శయస్మృత్తము ఫలములు; రస
చయనమునకు - రామిరెడ్డి చతురవచోర్వీ.

శ్రుతి ధర్మ యజన, ముపనిష
దతివ జిజ్ఞాస, యోగపాతనిష్టయు నే
గతిగమ్యలక్ష్యములో సా
హితికిని తదమృతపదమె యభీష్టము రెడ్డీ.

అంతఃకరణారామ వ
సంతము, సాహిత్యమధురవ స్పందన నే
కాంతోపదేశ ముఖమయి
సంతత మానందరతుల సాగును రెడ్డి

సుడుపులు మధురిమ చల్లగ
ఒడ లుపకారాభరణ సముజ్వలముగ; లో
నెడద కుశలోత్కటముగా,
నడుపును కావ్యానుశీలనము రెడ్డిమణీ.

ఈ మాంగల్య మనోహరంబగు మహాసృష్టిన్ విలోకింపు మో
యీ! మాధుర్యమె రాలు పెక్కుగతులన్ శృంగారమే శేలు; వి
ద్యా మీమాంసలు చాలవిక్ సరుదు శబ్దవ్యంజనామాత్రమై
ప్రేమాస్వాదన సల్పజాలె కవిమై శ్రీ రామిరెడ్డ్యగ్రణీ.

ఈ శాస్త్రిము నేలిరిమును
మీ రాజకులీను లుభయమిత్రత మెఱయన్;
నోరెఱు తెల్లనియున్నతు
చేరెడు గుమగుమల నెయ్యి చేకుర ప్రజకున్.

ప్రేమ స్థానీయములగు
కోమల సాహిత్యశాస్త్రగుప్త మనోజ్ఞ
శ్రీ మహిమలు వ్యాఖ్యాన క
లాముఖముగ దెల్పినా రలంకృతి రెడ్డి!

నిలిచితివి నేడు భావుక
లలితానుష్ఠాన సుమాంజల ప్రతిష్ఠై; మా
తెలుగుం గొమ్మ చిగుర్చును
ఎల కోకిలలును సుగాత్రమెత్తును రెడ్డి.

❊

### శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి నిగూర్చి

ఉ॥ ఘుమ్మనిపింపవే తెలుఁగుగడ్డ సమస్తముఁ దావక ప్రశ
స్తమ్మగు ఖండకావ్య సుమ సౌరభముల్; నినునుండి నేఁడు న్యా
యమ్మున కింత తిక్కనజయంతిమె సక్కృతిమయ్యెఁగాని త
థ్యమ్ముగ రాయప్రోలు కవితల్లజ! సత్కృతుఁడీవుగాదువో!!

నెల్లూరు 3—4—43

—దరిమడుగు కామయ్య.

## కపాలసందేశము.

★ —జి. జాషువకవి

గీ॥ ధయదశానవ ద్రిష్టకపాలములర
నా హరిహరమురఁ జూచియున్నాఁడ చేసి
నా కపాలాస్థి యొరుపకి నీకుఁబోవు
సృష్టిపరిణామమునకింత చింతయేల?

గా॥ దుష్కృహారు మఖానుకూల్యమున
విద్యుద్దేహముఁజేదఁగా యా
రోహమ్మల్ నిశ్చి నెడారిగాధ్యులయి
పోరెను ప్రాణముల్ పర్యటా
స్యమ్ముల్ ప్రేతగణభీషణంబుగ
శ్మశానష్ఠోని వేదాంతముల్
నమ్మించగల హాస్యరంజకము యోగాన్న నీ
కపాలాకృతుల్

సీ॥ అది యెవన్నమన్న దేహం బూడ్చి
నిశ్శ్యంబు వాసిపచ్చిన పిలవానికవము
అది రాజ్యకాంక్షఁ బాపభూమిలోన
నూలిన రాచవాని కళేబరము
అది మనుష్యులఁజూచి చెదరి యుద్యాం
బద్ధ యాచారకంబుని యుక్తిచేత
అది చిట్టుటాకిఁటఁ సాఁటు సగ్గం బైన
కడు పేదరాలి కంకాళయష్టి
అది మహార్తుల ప్రపలదాహములు దీర్చ
కనులు దడిసిన యాదర్శచిత్తుని సమాధి
మృత్యువళమైన మాతనా వృత్తికలన
జాయఁ ధూర్తుఁడు తూర్పార బట్టెకొండ?

ఉ॥ జీవితులైన బంధుగులు చిమ్మిన
శాప్ప నదీ పదాలలో
ప్లావితమైన మాదగు కపాలపరంపర
తార హారమై
భూవనితావతల్లి బుణముక్
దుడమట్టఁగదిర్చి శీర్ణమై
పొత్తు యమాగాంతరానఁ గృతి
పుణ్యుల బంగరుబంట చేలకన్.

మ॥ అవమానించెదవేల కమ్మటుపదుసాన్య
శేపు నమ్మంబలేక
దనుపున్ కాని శ్మశానభూములు ననంతశ్రీక
భూశాలితో
మనవో; చూడ వొరుండుకంతులు?
ధరణామ్మగాన్నంత రంగుండవై
కనభూమిన్ జరియించు నీ చరితముల్
వాత్రుచ్చు తాద్యంతముల్.

(శ్మశానవాటిక, అను గ్రంథమునుండి)

## రాష్ట్ర రైతుసంఘ ఏజంటు నియామకం.

గత నవంబర్ 7 తేదీన నన్ను ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం ఏజంటుగా కార్యవర్గంవారు నియమించినారు. అదిమొదలు అనారోగ్యమువల్ల రైతు తిరిగి పనిచేయలేక పోయినాను. ఇంకాగూడా నా ఆరోగ్యం చక్కబడలేదు. దేశంలో పరిస్థితులు నానా భిన్నాభిన్నంగా వున్నాయి. రాయలసీమ క్షామపరిస్థితులు, కూడు, గుడ్డ యితర జీవితావసరాలు దొరకక ప్రజలు నానాబాధలు పాలైపోతున్నారు. రైతుకూలీల పరిస్థితి నానా కంగారుగా వున్నది. యీ పరిస్థితులలో అన్ని జిల్లాలు తిరిగి, రైతాంగరకు అవసర చర్యలు జరుపుటకు శ్రీ కాలిప సుబ్బారావు గారిని సర్వాధికారములతో నా స్థానే రాష్ట్రసంఘ ఏజెంటుగా నియమించుచున్నాను.

నెల్లూరు 5-4-43 } నెల్లూరు వెంకట్రామానాయుడు, ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ఏజంటు.

## పక్షవాతమునకు-

మామందు ఆశ్చర్యంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి బాధనుండి విముక్తినిచ్చే క్రొక్కొత్తమందు. ఒక వారం మందు రు 5—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు.


కాకర్ల కామాక్షియ్యగారి

## పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు)

పక్షవాతం, రుద్రవాతం, కుష్ఠు, తిమ్మిర్లు మున్నగువానికి గ్యారంటీగ నయమౌను. డా॥ కాకర్ల కామాక్షియ్యగారి ఫోటో ట్రేడ్‌మార్కుగల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

5 రోజులకు ఔషధముల సెట్ రూ. 8-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కాకర్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిష్టు
183 కాకర్లవారివీధి, నెల్లూరు.

నమ్మకమయిన నగలవర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మాకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనే చేసి యివ్వబడును.

# ఆయుర్వేద ప్రాశస్త్యము.

పండిత వేదాలతిరుమల వెంకటరామానుజస్వామి,
(శతావధాని, ఆయుర్వేదకళాసంపాదకులు, హైదరాబాదు)

## ఆరోగ్యపద్ధతులు

ఉదయము, సాయంకాలము దంతధావనము చేయవలయును.

పుల్లెలమామిడితో ప్రక్షాళించిన పయోరియా వ్యాధి పోవును.

నిత్యము రెండువేళల స్నానము చేయవలయును.

కనీసము వారమునకొకసారి యైనను తలంటి పోసుకొనవలెను.

ఒంటిగడియప్రొద్దున ఏటి కాళ్లను త్రాగరాదు.

పాలుగుడిచినములకు తక్కువకాలములో క్షౌరం చేసుకోరాదు.

నిత్య క్షౌరము మీసాలు గొరుగుకొనుట, శరీరమునకు సంతోషాన్ని కలిగించును.

ప్రతిదినము వ్యాయామము (కసరతు) చేయవలయును.

మోకాటి యెత్తుగల కశివాసనమున కూర్చుండిన మూలవ్యాధి మలబద్ధకం వచ్చును.

కాలుకు కాలితో రుద్దిన శిరోబీజము దిగును.

ఉదయం చన్నీళ్లతో శిరస్నానం మంచిది.

వేడినీళ్లతో శిరస్నానము (తలఅంటుకొన్నప్పుడు తప్ప) చేయరాదు

విధవామపాకము నెయ్యిగాని, ఆముదింగాని ఆరికాళ్లకు మర్దనచేయించిన నేత్రరోగములు రావు, వచ్చినరోగములుపోవును. వెంట్రుకలు సుఖరూరముగా పెరుగును. మడిశులు పగులవు.

ప్రతినిత్యము శరీరమునకు నూనెరాచి వేడినీటితో స్నానముచేయుట శరీరమున కాంతిని మృదుత్వమును తెచ్చును.

భుక్తాయాసం తగ్గువరకు, నడక, సైకిలు, బండి మొదలగు ప్రయాణములు చేయరాదు. పరిణామశూల, గుండెజబ్బు, ఎక్కిళ్లు కలుగును, ప్రాణాపాయకరము.

టీ, కాఫీలతో రాత్రులు నిద్దురను చెడపరాదు.

### చికిత్సలు

శనచిగుర్లు, గుంటకలగరచిగుర్లు, మిరియాలు కలిపి నూరి శనగగింజలంత మాత్రలు, రోజాలో మూడు, పాలగుసార్లు ఉపయోగించితే చలిజ్వరాలు (మలేరియా) పయాపూను.

మిరియాలు, జీలకఱ, ధనియాలు - పావుతులం వంతున కల్కముచేసి పొంగించి త్రాగిన, సాధారణ జ్వరాలు అన్ని పోతవి.

పావుతులం చిర్రిమాలంపట్టు పదితులాల పల్లతో త్రాగితే రక్తములేదే అన్నమన్న నయమౌతుంది.

పలుసరాయి మెత్తగా నూరి నెయ్యి లేక కొబ్బరినూనెలో కలిపి అగ్నిమెయిలలకు వ్రాస్తే నొప్పులుపోయి మెయిలలు మాయమౌను.

ఒకే సైంధవలవణం తగినట్లుగా వేసుకొని పెరుకులాలవల్ల పలుగడుపున త్రాగితే అజీర్ణము, పరిణామశూల హరించును.

పావుతులం నెయ్యితిని పరితులాలు గోరు వెచ్చని నీళ్లుగాని ఆవుపాలుగాని త్రాగి పడుకుంటే తెల్లవారి తేలికగా విరేచనమౌతుంది. ఇట్లా కొన్నాళ్లు చేస్తే మలబద్ధకం పూర్తిగా పోతుంది.

జీలకఱ్ఱ పావుతులం మొదలు అరతులం వరకు పలిచి చప్పరించి తినిపన్ని నీళ్లు త్రాగితే పులిసిపులుపులు, అజీర్ణము, కలరా మాయమౌను.

తెల్ల గలిజేరుకూర ప్రతినిత్యము తింటే పంటాప్యాధులు పోతవి.

పతిత్రింకమునకు బంగారుభస్మం తినిపించాలి.

### విష చికిత్స

దుంపరాష్ట్రిము గంధంతీసి, కుట్టినచోట దళసరిగా కట్టుకేసి, కాచిన తేలువిషము వెంటనే శమించును.

నాగాకు పాడుముగాని, ముక్కుపొడుము గాని చిటికెడు నీళ్లతో త్రాగిస్తే పాము విషం వెంటనే దిగిపోతుంది. మరునాడు కొబ్బరినీళ్లు త్రాగించుట మంచిది.

ఫుంఖిక మామం తెగుపాటి పాలతో త్రాగిస్తే సర్వమూషికా విషములు శమించుతవి.

## అద్భుతగుణములు

ఉత్తరేణి బియ్యంతో పాయసము వండుకుని కడుపునిండా తింటే వారంరోజులదాకా ఆకలికాదు.

పావుతులం నెయ్యి అన్నం తినేముందు ప్రతినిత్యము తింటూంటే వయస్తంభనము.

పెన్నేరుగడ్డ చూర్ణము పావుతులం పదితులాల ఆవుపాలతో త్రాగితే తరగనిశుక్రవృద్ధి.

మిరపమున్ని (పిండి) చిన్న నిమ్మకాయంత ఉదయంతింటే వీర్యవృద్ధి దీనిపైన ఒకగంటవరకు ద్రవపదార్థము త్రాగరాదు.

కావిరాయి పాయిలోకాల్చి పొడుము చేసుకుని, చిటికెడు పొడుమును ఆయిదు తులాల నీళ్లతో త్రాగితే మామిడిపండ్లుతిన్నవేడి తగ్గిపోతుంది. నెత్తురుగడ్డలు లేవవు.

ఆరోగ్యం కాపాడుకుంటే ఆయుర్దాయం ఎక్కువౌతుంది.

---

## ప్రజారక్షణ సంఘాలు: (రైతు సేవ కొరకు)

తనగ్రామానికి, రెండు తనప్రాంతానికి కరువు వంటవచ్చేవరకు సరిపడుధాన్యం వున్నదా అని ఆలోచించాలి. లేనియెడల లెక్కవేసి తక్కువైన ధాన్యాన్ని ప్రజారక్షణసంఘాలద్వారా ఉన్నచోటినుండి తెప్పించుకోవాలి. ఆలస్యం అమృతం విషమన్నారు.

అదనవుపంటలుపండిన ముఖ్యంగా మాగాణి ప్రాంతాలవారు తమధాన్యాన్ని యిరుగుపొరుగు గ్రామాలవారికి, మెట్టప్రాంతాలవారికి ముందుగా అమ్మాలి. పేదరైతుకూలీ ప్రజలు ఆకలిచిచ్చు అర్పుటకే తమ ధాన్యం ఉపయోగపడేలాగు చూడాలి.

ఆంధ్రరాష్ట్రరైతుసంఘంవారు ఈ స్థితిగతులను అనగాహన చేసికొని ప్రజారక్షణసంఘాల ఆవశ్యకత, ఆశయాలు, విధులు ప్రకటించారు. మన నాయకులు ఆచార్య రంగాగారు, యితర రైతుసేవకులు ఆంధ్రదేశమంతటా ప్రజారక్షణ సంఘాల ప్రచారంచేయుటవల్ల గత సంవత్సరం యేర్పడిన ఆకాలకపు పరిస్థితులనుండి ప్రజారక్షణ సంఘాలద్వారా పోటీల్లు, కొల్లకొట్టలు రాకుండా ఆపగలిగినాము. కాక ధాన్యపు డిపోలుపెట్టి బీదసాదలకు పహాయపడినారు. అన్ని ప్రాంతాలలోనూ ప్రజారక్షణసంఘాలు ఏర్పరచుకొని కాటకమ్మురాకుండా చూసుకోవాలి.

నాగినేని వెంకయ్య,
ఆంధ్రరాష్ట్ర ప్రజారక్షణసంఘం అధ్యక్షులు.

## రైతు బాబు

సీ॥ పగలురాతిరి తీరు బడిలేని పంపారి
కాయంబునెడావని కష్టజీవి
అలయక నెత్తురుచేరులమున్న నా సామి
మడక దున్నుచునుండు మాన్యతనుడు
చలిమంచుకోర్చు కర్షక సార్వభౌముండు
చేరి కేవ్రులకు బ్రోచు రైతుండు
మడిగాడ్పుకెండ శా కుడులకోల్లగరాలు
కూలారిపోయిన పోలికుండు
కానవంగుళ్లకును జంకులేనివాడు
బక్కపడుగుల పదిపోగుల బడయువాడు
పరుల మోసేతిసిరంటు బడసివాడు
స్వార్థితపరుండు మా రైతుబాబు పేరు.
—దావచర్ల వీరరాఘవయ్య.

## పక్షవాతమునకు-

మామందు ఆమోఘంగా పనిచేస్తుంది. ఆ వ్యాధి శాశ్వతంగా మిమ్మలను ముక్తులచేస్తాము. దినులొద్దు వారం మందు రు 5—0—0.

డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిస్టు) సంతపేట - నెల్లూరు.

## నోటీసు

కావలి కో-ఆపరేటివ్ అడిష్నల్ సబ్‌జడ్జిగారి కోర్టులో.

క్లెయిం నెం 832, 833 / 1942 స్లు.

కావలితాలూకా పరపతిసంఘమువారు - వాది.
పఠాన్ యిస్మాయిల్ సాహెబ్ వగైరాలు ప్రతివాదులు.

పై నెంబర్లలో 1 ప్రతివాదిన్ని, చెరుకూరు వెంకన్న మరియున్నూ కలసి వ్రాసియిచ్చిన నెం. 2134 రు అప్పుపత్రము మీదనున్నూ, 1 ప్రతివాదిన్ని, N. వ్యాలరావు కలిసి వ్రాసియిచ్చిన నెం 2042 రు అప్పుపత్రము మీదనున్నూ పై రెండు నెంబర్లలో వాది దావా చేసియున్నాడు. సదరు దావాలు విచారణనిమిత్తం 11—4—43 తేదికి వాయిదా వేయబడి యున్నది. ఆ రోజు ఉదయం 8 గంటలకు 1 ప్రతివాది కావలి మకాములో తనకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల అతనిపరోక్షములో దావాలు తీర్మానించబడునని తెలుసుకోవలెను.

కావలి 28-3-43 } సిద్ధాంతి వెంకటసుబ్బయ్య, అడిష్నల్ సబ్‌జడ్జి.


ఆంధ్రదేశంలో "భాగ్యలక్ష్మి" విడుదలైంది మొదలు ప్రజలు తండోపతండాలుగ వచ్చి చూచి ఆనందిస్తున్నారు.

నాగయ్య - మాలతి : కృష్ణవేణి - మధురవాణి

నటించిన

# భాగ్యలక్ష్మి

మెప్పుపొందిన తెలుగువారి అభిమాన సమాజిక చిత్రము.

తమిళదేశంలోకూడ విడుదల ఆరంభమయింది.

## ఆంధ్రదేశంలో

8-4-43 ది మొదలు క్రిందిస్థలాల్లో 6-వ వారం.

బెజవాడ : కళామందిరం
విశాఖపట్నం : పూర్ణాథియేటర్
తెనాలి : సత్యనారాయణ
గుంటూరు : సరస్వతి
కాకినాడ : క్రౌన్

7-4-43 ది మొదలు 4-వ వారం.

కర్నూలు : జయలక్ష్మి

నెల్లూరు విడుదలకు యెదురుచూడండి!

పూర్తి వివరాలకు:
సౌత్ ఇండియాపిక్చర్సు లిమిటెడ్, కారైకుడి.

"భాగ్యలక్ష్మి" పాటలు : హిస్‌మాస్టర్ వాయిస్ కొలంబియా రికార్డులలో వినండి.

**Humour**

## ఉగాది బిరుదావళి.

[ ఈయేడు బిరుదాలు ప్రకటించరాదని నిర్ణయించుకొన్నప్పటికీన్నీ - మె యి ల్ పత్రికకు ఒక దండం పెట్టి ప్రకటిస్తున్నాము.]

—న్యూఢిల్లీ - విశంతువార్త.

కాంగ్రెసు పరిత్యక్త అధికారగ్రాహక
—కేశాల లచ్చయ్య.

అకాల అనర్హ పదవీ వ్యామోహా
—కేశాల లచ్చయ్య భార్య.

జిల్లాబోర్డు పార్శ్వద్వార ప్రవేశనా చాతుర్య
—పొణకా గోవిందయ్య.

రాజకీయ పునర్జన్మాభిలాషిత
—రావుసాహెబ్ పూర్ణపాకెం నాయుడు.

అధికారలోక మత్స్యవాంఛాతృప్త కామయోగి
—కానుటూరు లింగమామ.

సొక్కర్క శర్క ప్రియవచనాభిలాషి
—అత్తివరపు చక్కెరపొంగలి రెడ్డి.

(వివరణం: చక్కెర - బియ్యం వ్యాపారి)

జీర్ణనటీ నటోద్ధారక
—నేషనల్ వార్‌ఫ్రంట్ వారి పాపెళొమ్మ.

నానాక్షుద్ర పదవీప్రియ
—చుండూర్. రా. సాహెబ్.

యుద్ధసమయ సంజాత మహానాయక
—సాదూరు పంచాయతీ కిలమాసి లక్ష్మీనారయ్య.

శాంతిసమయ కాంగ్రెసు సేవానిరత
—కేశాల దశయ్య.

కూలీలసంఘ మిషకారాగార వైముఖ్య
—ఎ. సి. సుబ్బారెడ్డిమ.

నానావిధ సభాధ్యక్షపదవీ పాలనాదక్ష
—ఎక్స్ ప్రెసిడెంటు - ఎక్స్ మైకా మైనరు బెజవాడ రామచంద్రయ్య.

మునిసిపల్ కన్యా ప్రథమ నూత్న ప్రియుడు
—శాబుకాయుడనే అంచూరోళ్ల ప్రసాద్.

మండల సర్వ రెడ్డియువక మానసప్రియ
—చత్తివారి పిల్లోళ్లు.

సమయానుకూల దేశారాధన తత్పర
—మైకా రాఘవరెడ్డి.


నానావిధ అధికారారాధనప్రియ
—జక్కారావుసాహెబ్ రెడ్డి.

---

## ఉగాది కష్టాలు

—తూ॥ గాంధిచౌదరి, బి. ఏ.

జగడాలు పెయ్యడమంటే జిన్నాకు కష్టం.
అడిగినవారికి లేదనడం ఆమెరీకి కష్టం.
టోకియో మీద బాంబింగంటే టోజోకు కష్టం
ఇటుకలు మోసినవాడంటే హిట్లరుకు కష్టం
ఫీజు తగ్గించమంటే ప్లీడర్లకు కష్టం.
ఆదుపులో వుండమంటే ఆడవారికి కష్టం.
జమీందార్లను విమర్శించడం జ॥ రై॥ కష్టం.
నర్సుతో మాట్లాడితే డాక్టర్లకు కష్టం.
బకెటూరికి మారిస్తే పంతులమ్మకి కష్టం.
క్రికెటు కొడుతున్నానంటే కోమేలుకు కష్టం.
పేపరు రానకపోతే కోష్టీములాకు కష్టం.
ఆం॥ రా॥ వస్తుందంటే అరవభాయీలకు కష్టం.
త్యాగయ్యకి రక్షలంటే తమిళులకు కష్టం.
ఈ ఉగాదికి ప్రపంచంతా ముఖంగా లేరంటే రాకు కష్టం!




## హాలికుని పంచాంగము

(మొదటిపేజి కొరవ)

మోటారులో నిలుచుండి ఒక్క గుర్రాలచేత లాగించుకొంటూ సెల్ఫు డ్రైవింగులో వంకర టింకరగా వుత్తరాభిముఖుడై పోతాడు.

ఫలితం : ఉత్తరాన దేశక్షోభ - కరువు - యుద్ధం. 2 తెలుపుముఖాలవల్ల తెల్లజాతుల తమ మధ్య ఇతర జాతులను అణచివేస్తవి. పసుపు ముఖం నవ్వుతున్నది కాబట్టి జపానుకు చర్చిల్ పుణ్యాన ఈసంవత్సరం ఢోకా లేదు. కాక్రెస్ వల్ల దేశంలో ప్రతివాడు యుద్ధ వార్తలలో కాలంగడపునా - కాని దప్ప ఇతరసుద్దరొరకదు, అకాకినూడ సెవ్యానికిమాత్రమే. మోటార్లకటయు మై వుండవు-ఒక్క గుర్రాల ఫలితం స్వంతకారులు ఎందుకోలడం, చాలామంది గుర్రాలకొని తొఖకేక చంపడంజరుగుతుంది. వంకర టింకర నడకవల్ల మంచిగుర్రాలుహాట్ కేస్తు-ఇజమాయిలవాలడూరం నడిపిస్తవి తుపాకీవిరిగినందున యుద్ధం యీఏడు పూర్తి గాదు-మందు లేనందున శీఘ్రయుద్ధం జరుగదు పాహెబుల టోపితో వెనక చోదకుడున్నాడు కాబట్టి ముస్లింలు రాజీకి రారు. సంక్రాంతిపురుషుడు ఉమ్మెత్తకాయల భక్షిస్తున్నాడు కాబట్టి ప్రభుత్వ పత్రికలధోరణి వెర్రి పిచ్చి గా వుంటుంది.

ముక్కంటాయఫలాలు:-

సర్తకులకు కడపటిది మన్న - చివరకు వారికి మిగిలేది అదే!

రైతుకు మూడూ మన్న - సెన్యపు కష్టం మాత్రం మిగులుతుంది.

అధికారులకు మూడూ మిన్న.

పీదలకు మొదటి రెండు మన్న - (అంటే కూటికి గుడ్డకుమాత్రం)

గోబ్రాహ్మణులకు శుభమగు గాక!

అన్నిరకాల వస్త్రాలకు ప్రసిద్ధికెక్కినది.

ట్రంకురోడ్డు

కేశవరాం అండ్ కో.,

నెల్లూరు.

హెడ్డాఫీసు : మదరాసు.

## ఆరోగ్యభవనము దండువారిపేట : నెల్లూరు.

ఈ చికిత్సాలయమున ఆయుర్వేద చికిత్సలు పంచకర్మ విధానము గా జరుపబడు చున్నవి. రోగులకు వసతి సౌకర్యములు గలవు. ప్రధానచికిత్సకులు పండిత ఏటూరు శ్రీనివాసాచార్యులు గారు పలకోలను ఉచితముగ నిత్తురు.

యోగరత్నాకరము గ్రంధకర్త వద్దను, బెజవాడలో Dr. కంభంమెట్టు విష్ణువర్ధనరావు గారి వద్దను, హైదరాబాదులో ఆయుర్వేద కళా, ఆఫీసు వద్దను దొరకును, ధర 11-0-0 లు. ఖర్చులు కొనువారే భరించవలెను.

## శక్తిమయి

20 రోజుల సేవ్యం 3 రూ.
40 రోజుల సేవ్యం 5 రూ.
పోస్టేజి 8 అ. కేటలాగు వుచితం.

నూరజ్ ఫార్మసీ,

147, తిరువత్తియూర్ హైరోడ్డు, వాషర్ మెన్ పేట, మద్రాసు.

మీకు కావలసిన మంచిరక్తము, బలము, శక్తి, చటుత్వం, వుత్సాహం యిస్తుంది. ఉదర, మూత్ర, రక్త, చర్మ సంబంధమైన సకల వ్యాధులకు, ఆమోఘంగా గ్యారంటీగ నయంచేయుటలో శక్తిమయి అగ్రప్రసిద్ధి చెందినది.

ఈ మూరే "శక్తిమయి" తెప్పించి వాడి ఆరోగ్యం పొందండి.

# ఆమోఘమైన 2-వ వారం

దర్శనము •




పావనము •

## క్రింది కేంద్రములందు హాలులు క్రిక్కిరిసి పోతున్నవి.

| | | |
|---|---|---|
| బెజవాడ | .... .... | శ్రీ రామా టాకీసు |
| తెనాలి | .... .... | శ్రీ వెంకటేశ్వర టాకీసు |
| గుంటూరు | .... .... | జూపిటరు టాకీసు |
| రాజమండ్రి | .... .... | గజలక్ష్మి టాకీసు |

## 4-4-43 నుండి

| | | |
|---|---|---|
| ఏలూరు | .... .... | పాండురంగ టాకీసు |

## ఉగాది వారంలో

కాకినాడ, విశాఖపట్నం మొదలగు ముఖ్య కేంద్రాల్లో విడుదలకు యెదురు చూడండి.

ఫేమస్ ఫిలిమ్సు, స్టార్ కంబైన్సువారి సంయుక్త నిర్మాణము.

ఆంధ్ర జిల్లాలకు (దత్తమండలానికి మినహాయించి)

డిస్ట్రిబ్యూటర్లు : ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్, బెజవాడ, నెల్లూరు.

★ కృష్ణప్రేమ గీతికలు హిజ్ మాస్టర్సు వాయిస్, కొలంబియా రికార్డులలో వినండి. ★

Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Panduyari St., Nellore (S. I.)